తేపస్సి - క్రీడా / సినిమా

తెలుగు దినపత్రిక

(టీ మీడియా అనుబంధం)

9 అక్టోబర్ 2026 శుక్రవారం

పంజాబ్‌కు భారీ షాక్

2027 ఐపీఎల్ సీజన్‌కు ప్రారంభానికి ముందే పంజాబ్ కింగ్స్‌కు భారీ షాక్ తగిలింది. ఆ జట్టు సపోర్టింగ్ స్టాఫ్‌లో నుంచి జేమ్స్ హోప్స్, బ్రాడ్ హెడిన్ తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ మేరకు తమ నిర్ణయాన్ని ఈ ఇద్దరూ ఫ్రాంచైజీ మేనేజ్‌మెంట్‌కు తెలియజేశారు. వీళ్ల నిష్క్రమణను పంజాబ్ కింగ్స్ ఫ్రాంచైజీ అధికారికంగా ధ్రువీకరించింది. ఈ మేరకు 'థాంక్స్' పోస్టు చేసింది. 'మీ జ్ఞానానికి, అభిరుచికి డ్రెస్సింగ్ రూమ్‌లోని జ్ఞాపకాలకు ధన్యవాదాలు' అంటూ ఈ ఇద్దరితో ఉన్న ఫోటోను షేర్ చేసింది.



'విరాట్ బౌటైతే నాకు అన్నం కూడా తినాలనిపించదు'



బాలీవుడ్ నటుడు నానా పటేకర్‌కు సినిమా రంగం కంటే ముందు క్రికెట్‌పైనే ఎక్కువ ఆసక్తి ఉండేది. చిన్నప్పుడు భారత్ - పాకిస్థాన్ మ్యాచ్ జరుగుతున్నప్పుడు తాను టీవీ ముందు నుంచి కదిలేవాణ్ని కాదని అయన గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పిన మాటలు ఇప్పుడు వైరల్‌గా మారాయి. అంతేకాదు ఆయన టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని అమితంగా ఇష్టపడ్డేవాడు. ఎంతలా అంటే, అతడు బౌటైతే అన్నం కూడా తినాలని అనిపించేది కాదని మరో ఇంటర్వ్యూలో చెప్పారు. గుండెపోటుతో గురువారం నానా పటేకర్ కన్నుమూసిన నటథ్దంలో ఆయనకు సంబంధించన పాత వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మాదాయి. అందులో క్రికెట్‌ను ఎంతలా ప్రేమించేవాదో అయనే స్వయంగా చెప్పారు.

ఏకధాటిగా 5 గంటలు అబ్డామినల్ ప్లాంక్..



అమె వయసు ఇరవై ఒక్కటో, ముప్పై ఒక్కటో కాదు ఏకంగా 61 ఏళ్లు, అరవై ఒక్కలో వయసులో కరోక క్రమతో ఆమె అసాధారణ రికార్డు నెలకోల్పింది. ఏకధాటిగా ఐదుగంటలపాటు అబ్డామినల్ ప్లాంక్ పోజిషన్‌లో ఉండి ప్రపంచ రికార్డు సృష్టించింది. ఆమెనే కెనడాకు చెందిన మహిళ డోన్నాజీన్ వైల్డ్. వయసు కేవలం ఒక సంఖ్య మాత్రమేనని, ఏదైనా సాధించాలనుకుంటే వయస్సు అడ్డుకాదని ఆమె నిరూపించారు.

ప్రతి ఒక్కరూ ఏదో ఒక రోజు వెళ్లిపోవాల్సిందే



ప్రముఖ సినీ నటుడు నానా పటేకర్ గురువారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఈ క్రమంలో ఆయనకు సంబంధించన ఓ ఆసక్తికరమైన విషయం ప్రస్తుతను వార్తల్లో నిలిచింది. తన అకాళ మరణానికి కేవలం మూడు రోజుల ముందే గోవాలో జరిగిన ఓ కార్యక్రమంలో పటేకర్ మాట్లాడారు. ఆ సమయంలో తనదైన శైలిలో మాట్లాబమా, "ప్రతి ఒక్కరూ ఏదో ఒక రోజు వెళ్లిపోవాల్సిందే, రేపు నేను ఉంటానో లేదో నాకు తెలియదు. ఆ సమయం ప్రతి ఒక్కరి జీవితంలోనూ పస్తుంది. కానీ అది రాకముందే, 'నేను చేయాలనుకున్న పనిని చేయగలుగుతున్నానా? దాని కోసం ప్రయత్నం చేశానా?' అని మనం ఆలోవించుకోవాలి" అని వ్యాభ్యానించారు.

విడుదలకు ముందే 'రామాయణ' నిర్మాతకు ఐటీ షాక్..



బాలీవుడ్ 'రామాయణ' నిర్మాతలో ఒకవైన నమిత్ మల్హోత్రాకు చెందిన కార్యాలయాల్లో అదాయపు పన్ను శాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. ముంబయిలోని అయన సంస్థ 'ప్రైమ్ ఫోకస్ లిమిటెడ్' కార్యాలయాలతో పాటు, అర్థిక సలహాదారులు మరియు సీఏ ఆఫీసుల్లో ఈ తనిభీలు చేపట్టినట్లు సమాచారం. విదేశీ లావాదేవీలు, నిధుల బదిలీకి సంబంధించన పత్రాలపై అధికారులు ప్రధానంగా ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఐటీ సోదాల వార్తల కారణంగా స్టాక్ మార్కెట్‌లో 'ప్రైమ్ ఫోకస్' షేరు విలువ సుమారు 8 శాతం వరకు పడిపోయింది. అయితే, ఈ తనిభీలపై ఐటీ శాఖ నుంచి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన వెలువదేలేదు.